క్లుప్తంగా

కొత్తకోటలో ధర్మశ్రీ సతీమణి విస్తృత ప్రచారం



కొత్తకోటలో ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న విజయ

రావికమతం: చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ సతీమణి విజయ శుక్రవారం కొత్తకోటలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇక్కడ 10, 11, 12 వార్డుల్లో ఇంటింటికి తిరిగారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. మహిళలను, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ధర్మశ్రీని, ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నను గెలిపించాలని అభ్యర్థించారు. జెడ్పీటీసీ తలారి రమణమ్మ ఆదిమూర్తి, సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, ఎంపీటీసీలు కుంచాలక్ష్మి, పూడి దేవ, పైల చినమ్మలు, నాయకులు శీలం గోవింద, నాయకులు సోమిరెడ్డి రాజు, గోవింద, గ్రటెడ్డి దేముళ్లు, భీమరాతి శ్రీను, వీరవిల్లి బాబూరావు, మహిళ నాయకురాలు లేగా ఉష పాల్గొన్నారు.

జగనన్నది సుపరిపాలన



కింతాడలో కరపత్రాలను అందిస్తున్న సర్పంచ్ ముత్యాలనాయుడు

కె.కోటపాడు: ఐదేళ్లలో ప్రజలకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలనను అందించినట్లు సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు అన్నారు. కింతాడలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, ఈర్లె అనురాధలకు మద్దతుగా శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలను అందించారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సహకారంతో గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఎంపీటీసీ పల్లా కన్నమ్మ, పల్లా రాజేష్, ఆర్బీకే చైర్మన్ అక్కన్న పాత్రుడు, శ్రీనివాసరావు, పల్లా రామ్మూర్తినాయుడు పాల్గొన్నారు.

వేతనదారులకు మజ్జిగ పంపిణీ



మజ్జిగ, శీతల పానీయాలు అందిస్తున్న శివాజీరాజు, సూర్యనారాయణ

కె.కోటపాడు: వేసవి దృష్ట్యా ఉపాధి వేతనదారులు జాగ్రత్తలు పాటించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు అన్నారు. పాచిలవానిపాలెంలో కృష్ణసాగరం చెరువులో పూడికతీత పనులను చేస్తున్న 300 మంది వేతనదారులకు వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, వార్డు మెంబర్ వంటాకు గోవిందరావు మజ్జిగ, శీతల పానీయాలను సమకూర్చారు. వీటిని శివాజీరాజు వేతనదారులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా ఎండలు కాస్తున్నందున ఉదయం ఐదు గంటలకే పనిప్రాంతానికి వచ్చి పదింటి కల్లా ఇళ్లకు చేరాలన్నారు. లేదంటే వడదెబ్బకు గురవుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఆకుల సాయి ప్రసాద్, వార్డు మెంబర్ వంటాకు రామునాయుడు, పాల సంఘం అధ్యక్షుడు సిరపరపు రమణారావు, గండి సత్యం, రొంగలి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు వ్యక్తి మృతి



వెంకట్రావు (ఫైల్)

రావికమతం: వడదెబ్బకు గురై రావికమతం గ్రామానికి చెందిన గూడెపు వెంకట్రావు(44) గురువారం రాత్రి మృతి చెందాడు. ఉదయం అనకాపల్లి పని మీద బైక్‌పై వెళ్లి మరలా తిరిగి ఒంటి గంట ప్రాంతంలో వచ్చాడు. వచ్చిన కాసేపటికే ఎండదెబ్బ తిన్న అతడు సొమ్మసిల్లి పడిపోయాడు. దాంతో భార్య లక్ష్మి భయంతో కేకలు వేయగా బంధువులు రావికమతం ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించినప్పటికీ ఫలితం లేకపోయింది. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

పింఛన్‌దారులపై పచ్చమూక కుట్ర



రావికమతం: ఎండలో మూడు కిలోమీటర్ల దూరం నుంచి పింఛన్ కోసం వచ్చి ఆయాసంతో సేద తీరుతున్న వృద్ధురాలు

- కోర్టుకెక్కి వలంటీర్ల సేవలు నిలిపివేత
- పింఛన్ కోసం అవ్వాతాతల కష్టాలు
- బ్యాంకుల వద్ద గంటలకొద్దీ క్యూలు
- మండుటెండలో పండుటాకుల విలవిల
- చంద్రబాబుపై ఆగ్రహం



కె.కోటపాడు సీఎస్‌పీ కేంద్రం వద్ద పింఛన్ నగదు కోసం వేచి ఉన్న పింఛన్‌దారులు



రావికమతం: కొత్తకోట స్టేట్ బ్యాంకులో పింఛన్ కోసం బారులు తీరిన అవ్వాతాతలు

రావికమతం/కె.కోటపాడు/బుచ్చెయ్యపేట/రోలుగుంట/చీడికాడ/దేవరాపల్లి/మాడుగుల రూరల్: టీడీపీ అధినేత చంద్రబాబు నిర్వాకంతో సామాజిక పింఛన్‌దారులకు కష్టాలు తప్పడం లేదు. వైఎస్సార్ సీపీ ప్రతిష్ట దెబ్బతీయడానికి సార్వత్రిక ఎన్నికలను మిషగా చూపించి కోర్టుకెక్కి ఈసీతో వలంటీర్ల సేవలను నిలుపుదల చేయించాడు. పర్యవసానంగా ప్రతి నెలా పండుటాకుల ఇంటికే వస్తున్న పింఛన్ సొమ్ము ఆగిపోయింది. దాంతో ఈ నెలలోనూ పింఛన్ కష్టాలు కొనసాగుతున్నాయి. మండుటెండలో ఆయాసపడుతూ బ్యాంకులు, మీసేవ కార్యాలయాలకు శుక్రవారం సైతం వచ్చి క్యూలో నిలబడి ఆపసోపాలు పడుతున్నారు.

- రావికమతం మండలం కొత్తకోట స్టేట్ బ్యాంకు పరిధిలోని 20 గ్రామాలు, రావికమతం యూనియన్ బ్యాంకు పరిధిలో మరో ఇరవై గ్రామాలు, సీతయ్యపేట, దొండపూడి స్టేట్ బ్యాంకు పరిధిలోని మరో 45 గ్రామాల అవ్వాతాతలు పింఛన్ కోసం మూడు రోజులుగా వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 13,890కు పైగా పింఛన్‌దారులున్నారు. వారంతా ఆలస్యమైతే ఏమవుతుందోనన్న ఆందోళనతో ఉన్నారు. బ్యాంకు వద్ద గంటల తరబడి లైన్లో నిల్చున్నా తీరా దగ్గరికి వచ్చాక ఆధార్ లింక్ కాలేదని, ఈకేవైసీ చేయించాలని చెబుతుండటంతో ఎండకు తాళలేక, పని జరగక అసహనానికి గురవుతున్నారు. ఇప్పటి వరకూ ఇంటికే చక్కగా వలంటీర్లు వచ్చి చిరునవ్వుతో అందించే వారని, తమకేటీ ఈ యాతన అంటూ.. దీనికి కారణమైన పచ్చముఠాను చీవాట్లు పెడుతున్నారు.
- కె.కోటపాడు, చౌడువాడ, ఆనందపురం, ఎ.కోడూరు సీఎస్‌పీ కేంద్రాలు పింఛన్‌దారులతో కిటకిటలాడాయి. వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బ్యాంకు ఖాతాల్లో 7,741 మందికి గాను 7,684 మంది విత్‌డ్రా చేసుకోగా, 3,316 మందికి గాను 3,179 మంది ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.
- మాడుగుల మండలంలో బ్యాంకు ఖాతాలకు సంబంధించిన 9,020 మందికి గాను 8,937 మంది పింఛను నగదును విత్ డ్రా చేసుకున్నారని ఎంపీడీవోఆర్. కాశీప్రసాదురావు శుక్రవారం తెలిపారు. 2,932 మందికి గాను 2,724 మందికి సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారన్నారు.



బుచ్చెయ్యపేట: సీతయ్యపేట ఎస్‌బీఐ వద్ద తీవ్ర ఎండలో వృద్ధులు పడిగాపులు



దేవరాపల్లి యూకో బ్యాంక్ వద్ద పడిగాపులు కాస్తున్న అవ్వాతాతలు

- దేవరాపల్లి మండలంలో 7,774 మందికిగాను 7730 మంది నగదు విత్‌డ్రా చేసుకోగా, 2,637 మందికిగాను 2,437 మంది ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. దేవరాపల్లిలో స్టేట్‌బ్యాంక్, యూకో బ్యాంక్, బీసీ పాయింట్ల వద్ద ఉదయం 8 గంటల నుంచే వృద్ధులు, దివ్యాంగులు బారులు తీరారు.
- చీడికాడ మండలంలో 6,548 మందికి గాను 6,499 మంది విత్ డ్రా చేసుకోగా, ఇంటింటికీ వెళ్లి 2,265 మందికి గాను 2,114 మందికి పింఛన్లు పంపిణీ చేశారు.
- బుచ్చెయ్యపేట మండలంలో 10,480 మంది పింఛన్‌దారులు ఈ నెల పింఛన్ పొందడానికి బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తమకు ఈ దుస్థితి తీసుకొచ్చిన టీడీపీపై దుమ్మెత్తి పోస్తున్నారు.

ఇంటికే పింఛన్ పంపండి



నాకు కీళ్ల నెప్పులు.. సరిగా అడుగేయలేను. అడుగు తీసి అడుగువేయాలంటే చాలా నెప్పిగా ఉంటుంది. అలాంటిది ఎండతో మూడు రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా. ఇంకా పింఛన్ ఇవ్వలేదు. చాన్నాళ్లు నుంచి లావాదేవీలు చేయక పోవడంతో ఈకేవైసీ చేయాలంటున్నారు. నాకు ఇంటికే వచ్చి పింఛన్ ఇచ్చేలా చేయండి.
విసారపు రాము, కొత్తకోట, రావికమతం మండలం

ఆధార్ లింక్ కాలేదంటున్నారు.



నాకు సరిగ్గా కళ్లు కనిపించవు. మన వరాలి సహాయంతోనే ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటి వరకూ బాగానే పింఛన్ ఇంటికి తెచ్చి ఇచ్చేవారు. నెల రోజులుగా ఇబ్బందులు పడుతున్నాను. పింఛన్ కోసం మూడు రోజులుగా ఎండలో బ్యాంకుకు, మీసేవకు తిరుగుతున్నా, ఆధార్ లింక్ చేయాలని డబ్బులివ్వడం లేదు. నాకు పింఛనే జీవనాధారం. ఎప్పటిలా మా ఇంటికి పింఛన్ తెచ్చి ఇవ్వాలి.
– శరపాక నర్సయ్యమ్మ, ప్రకాష్‌నగర్, రావికమతం మండలం

బాబుకు ఇంత దుర్మార్గమా?



అవ్వతాతలపై, వలంటీర్లపై చంద్రబాబుకు ఇంత పగ ఎందుకు? ఒకటో తేదీ తెల్లవారుజామునే అవ్వాతాతలు హాయిగా పింఛన్లు అందుకునేవారు. చంద్రబాబు మిత్రుడు నిమ్మగడ్డ రమేష్‌తో వలంటీర్లపై కోర్టు ద్వారా ఆంక్షలు పెట్టడంతోనే ఇబ్బందులు తలెత్తాయి. ఎండలో రాలేక ఇబ్బందులు పడుతున్నారు. వారి కష్టం చూసి చలించిపోయి ఉదయం నుంచి బైక్‌పై ఒక్కొక్కరిని బ్యాంకుకు తీసుకు వచ్చి డబ్బులు ఇప్పించి మళ్లీ ఇంటికి చేర్చుతున్నాను.
గుడివాడ చంటి, మిలట్రీనగర్, కొత్తకోట, రావికమతం మండలం

చంద్రబాబు కుట్రతోనే..



గత టీడీపీ హయాంలో అష్టకష్టాలు పడి పింఛన్ సొమ్ము తీసుకునేవాళ్లం. జగన్‌బాబు ముఖ్యమంత్రి అయ్యాక మా కష్టాలు తీరాయి. ఒకటినే వలంటీర్ ఇంటికి వచ్చి తలుపు తట్టి నవ్వుతూ పలకరించి పింఛన్ ఇచ్చేవారు. చంద్రబాబు కుట్రతో వలంటీర్ల సేవలు నిలిచిపోయాయి. ఇప్పుడు రోలుగుంటలో ఏకైక గ్రామీణ బ్యాంకుకు మైళ్ల దూరం ఒకరి సాయంతో వచ్చి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలే ఎండలు, వడగాడ్పులకు ఇక్కట్లు పడుతున్నాను. మరలా తలుపుతట్టి పింఛన్ ఇచ్చే వైఎస్సార్ ప్రభుత్వం రావాలి.
– లగుడు ఎర్రయ్యమ్మ, లగుడు కొత్తూరు, పదాలపాలెం పంచాయతీ, రోలుగుంట మండలం

పింఛన్ కోసం బ్యాంకుకు ఎల్లాలంట



ముందు నెల వరకు వలంటీరు మా ఇంటికి పింఛన్ సొమ్ము తెచ్చి ఇచ్చేవాడు. పోయిన నెలలో చంద్రబాబు చేసిన పనికి మూడు కోసుల్ల దూరంలో వీరభద్రపేట పంచాయతీ ఆఫీస్‌కు వెళ్లి తెచ్చుకున్నాను. ఇప్పుడేమో చీడికాడ బ్యాంకుకు ఎళ్లమంటున్నారు. ఈ ఎండలల్లో నడుచుకుని ఎలా వెళ్లాలో చెప్పండి. మా ముసలోళ్లను ఇంత బాధపెట్టిన వారు అనుభవిత్తారు.
– బొడ్డు దేముడమ్మ, గొప్పూరు గ్రామం, వీరభద్రపేట పంచాయతీ, చీడికాడ మండలం

మళ్లా రమ్మంటున్నారు



ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ సొమ్మును వలంటీర్ ఇంటి వద్దకు తెచ్చి ఇస్తుండేవారు. ఈ నెల పింఛన్ నగదు బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు పంచాయతీ అధికారులు చెప్పారు. బ్యాంక్ వద్దకు వెళితే చాలా కాలంగా ఖాతా లావాదేవీలు జరగలేదని, సాయంత్రం రావాలని చెప్పారు. ఎండలు చూస్తే ఎక్కువగా ఉన్నాయి. గతంలో వలే పింఛన్ సొమ్మును వలంటీర్ల ద్వారా ఇప్పిస్తే ఎంతో బాగుంటుంది.
– గజ్జి సన్నిబాబు, పింఛన్ లబ్ధిదారులు, కె.కోటపాడు

చంద్రబాబూ ఏం బాగుపడతావు



నాకు 80 ఏళ్ల వయస్సు పింఛన్ డబ్బులపైనే ఆధారపడి జీవిస్తున్నాను. ఈ నెల పింఛన్ బ్యాంకు ఖాతాలో వేశారంటే గూను వంచుకుని సీతయ్యపేట బ్యాంకుకు వచ్చాను. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బ్యాంకు వద్ద క్యూలో ఉంటేనేగాని పింఛన్ నగదు అందుకోలేకపోయాను. ఈ ఎండలో మరలా ఇంటికెళ్లాలంటేనే భయ మేస్తోంది. మమ్మల్ని ఏడిపిస్తున్న చంద్రబాబూకు మా ఉసురు తగులుతుంది.
– తాటి రాజులమ్మ, వృద్ధురాలు, గొంప, బుచ్చెయ్యపేట మండలం

వృద్ధాప్యంలో ఇదేం కష్టం



ప్రతి నెలా మా వలంటీరు ఇంటికొచ్చి ఆరు గంటలకే పింఛన్ నగదు ఇచ్చేవారు. రెండు నెలలుగా వలంటీర్ ఇంటికి రావడం లేదు. ప్రభుత్వం అందించే పింఛన్ డబ్బులతోనే నెలకు సరిపడా సరుకులు, మందులు కొనుక్కుంటాను. 85 ఏళ్ల వయస్సులో పింఛన్ నగదు కోసం బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నారు. మాలాంటోళ్లకు వలంటీర్లు ద్వారానే ఇంటి వద్దే పింఛన్ అందించి ఆదుకోవాలి.
– సాదరబోయిన చినబుల్లి, వృద్ధురాలు, ఉప్పరగూడెం, బుచ్చెయ్యపేట మండలం

చంద్రబాబు గెలిస్తే కరువు కాటకాలు

- పేదల బతుకులు మారాలన్నదే జగనన్న సంకల్పం
- మంచి చేస్తున్న వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి
- 15 గ్రామాల్లో ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ఎన్నికల ప్రచారం



ఫంగిడిలో తీవ్ర ఎండలోనూ చెట్టు నీడలో ప్రజల వద్దకెళ్లి అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మశ్రీ



సీతయ్యపేటలో టీడీపీ మోసపూరిత హామీలపై ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఎప్పుడు అధికారం చేపట్టినా, కరువు కాటకాలతో రాష్ట్రం ఆకలితో అలమటిస్తుందని వైఎస్సార్‌సీపీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి, విప్ కరణం ధర్మశ్రీ విమర్శించారు. మండలంలోని 15 గ్రామాల్లో శుక్రవారం ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. 45 డిగ్రీల ఎండ తీవ్రత, ఉష్ణోగ్రతను సైతం లెక్క చేయకుండా గొర్లెపాలెం, రాజుపాలెం, ఫంగిడి, ఎస్.ఎల్.నగర్, పెదపూడి, సీతయ్యపేట, చింతపాక, కరక, తురకలపూడి, చిట్టియ్యపాలెం, తైపురం, రాజాం, ఆర్.శివరాంపురం, పీపీ అగ్రహారం, చిన్నయ్యపాలెం గ్రామాల్లో ఇంటింటా తిరిగారు. తొలుత ధర్మశ్రీకి ఆయా గ్రామాల్లో మహిళలు ఎదురెళ్లి హారతలిచ్చి స్వాగతించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో రెండేళ్ల కరోనాతో పాలన ఆగిపోయిన జగనన్న మాత్రం ఎక్కడా సంక్షేమ కార్యక్రమాలు ఆపలేదన్నారు. ప్రతి ఇంటికి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు లబ్ధి చేకూర్చారన్నారు. 14 ఏళ్లు పాలించిన చంద్రబాబునాయుడు ప్రజల కోసం ఒక్క సంక్షేమ పథకమైన అందించారా అని ప్రశ్నించారు. డ్వాక్రా, రైతు రుణాలు మాఫీ చేయకుండా ఇంటికో ఉద్యోగం, నెలకు రెండు వేలు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ఎలా మోసం చేశారో ప్రత్యక్షంగా చూశామన్నారు. ఇప్పుడు ఇంటింటా వచ్చి వలంటీర్లు పింఛన్ అందించకుండా, నాల్గో విడత ఆసరా, చేయూత నగదు రాకుండా అడ్డుకున్న టీడీపీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పది రోజుల్లో ఆసరా, చేయూత నగదు బ్యాంకుల్లో జమయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. గెలిచిన వెంటనే రాజాం, తట్టబంద రోడ్డును వేశామన్నారు. మరలా ఎన్నికలైన వెంటనే రూ.1.48 కోట్లతో రోడ్డు అభివృద్ధి చేస్తామన్నారు. తురకలపూడి ఆస్పత్రితోపాటు ప్రతి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా, హెల్త్ సెంటర్, నాడు- నేడు పనులతో పాఠశాలలు అభివృద్ధి చేశామన్నారు. మీకు మీ కుటుంబాలకు మేలు చేస్తున్న వైఎస్సార్ ప్రభుత్వాన్ని ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పలు గ్రామాల్లో ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన తాగు నీరు, కాలువలు, కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులు చేస్తామన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు గోకివాడ వరకృష్ణ, రాము, నమ్మి అప్పలరాజు, మరిసా నాని, ఇందలి కోటేశ్వరరావు, గొలజాన శ్రీను, సుంకరి శ్రీను, భూషణం, సత్యారావు, అప్పలనాయుడు, ముచ్చకర్ల శ్రీను, అమ్మునాయుడు, గుద్దేటి శ్రీను, ఆర్బీసీ రమణ, బాబూరావు, సంజీవరావు పాల్గొన్నారు.

వలస పక్షుల మాయమాటలు నమ్మొద్దు



ప్రచారం చేస్తున్న బూడి రమణమ్మ

దేవరాపల్లి: టీడీపీ, బీజేపీలకు చెందిన వలస పక్షులు ఎన్నికలు పూర్తి కాగానే ఎగిరిపోతాయని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సతీమణి రమణమ్మ ఓటర్లను అభ్యర్థించారు. దేవరాపల్లి మెయిన్ రోడ్డు, బీరకవీధి, రామాలయం వీధి, ఉప్పల వీధిల్లో ఎంపీ అభ్యర్థి ముత్యాలనాయుడు, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధలకు మద్దతుగా ఆమె శుక్రవారం రాత్రి ఇంటింటా ప్రచారం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మరింత సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలంనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరదపురెడ్డి లలితానాయుడు, సీనియర్ నాయకుడు గండిపడాల అప్పలరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ కేవీ రమణ, వరదపురెడ్డి చంద్రరావు, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి రొంగలి నారాయణమ్మ, మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి వరలక్ష్మి, వేచలపు వాణి, గంగవంశం రజిని, కొరుపోలు శ్రీను, వరదపురెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే సీఎం జగన్ ఎజెండా

32 గ్రామాల్లో మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధకు పూలు జల్లి ఆశీర్వదిస్తున్న రావిపాలెం గిరిజన మహిళలు



జాలంపల్లి గిరిజనులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ తదితరులు



గిరిజన విద్యార్థులకు భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ

మాడుగుల: పార్టీలకతీతంగా నిరుపేదల సంక్షేమంతోపాటు అభివృద్ధే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎజెండాగా నిరంతరం పని చేస్తున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. జాలంపల్లి పంచాయతీలో 14 గ్రామాలు, ఎల్. పొన్నవోలు పంచాయతీలో ఆరు గ్రామాలు, జేడీపేట పంచాయతీలో 3 గ్రామాలు, సత్యవరం, డి. గొటివాడ, ఒంటి కొంప శ్రీరాంపురం, సాగరం, సురవరం, ఓడపాడు, ఎం.కె వల్లాపురం, ఎం. కోటపాడు, వంటర్లపాలెం, కేజేజేపురం గ్రామాల్లో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఆమెకు ప్రతి గ్రామంలో మహిళలు ఎదురెళ్లి నుదుట తిలకం దిద్ది హారతులు పట్టి బ్రహ్మరథం పట్టారు. జై జగన్, జై బూడి, జై అనురాధ అంటూ నినాదాలతో హోరెత్తించారు.

మండుటెండను సైతం లెక్క చేయకుండా...

మండుటెండను సైతం లెక్క చేయకుండా కాలినడకన ఎల్.పొన్నవోలు, జాలంపల్లి గ్రామాల్లో కొండలు గుట్టలు ఎక్కి గిరిజనులను అనురాధ కలిశారు. ఈ నెల 13న ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తన తండ్రి బూడి ముత్యాలనాయుడును, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఇతర ప్రాంతాలకు చెందిన టీడీపీ, బీజేపీ అభ్యర్థులను నమ్మొద్దని, మన కష్టాలు వారికి తెలియవన్నారు.

అవ్వాతాతలకు భరోసా

జాలంపల్లి, కామకూటం, రావిపాలెం, కొండవీధి, గొప్పూరు గ్రామాల్లో గిరిజన వృద్ధులను అక్కున చేర్చుకుని అండగా ఉంటానని అనురాధ భరోసా కల్పించారు. ఇంకా గ్రామాల్లో మిగిలిన పనులు ఎన్నికలు తర్వాత పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, పార్టీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, సర్పంచ్‌లు దారా మల్లేశ్వరి చిన్ని, వేగేసిన ప్రభాకరరాజు, కొసిరెడ్డి కృష్ణమూర్తి, అల్లాడి నాగేశ్వరరావు, శోలం రమేష్, కోట్ని జయమ్మ, జామి రమణబాబు, ఎడ్ల కళావతి, నేమాల గురువునాయుడు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, సాగాన కొండమ్మ, తలారి అప్పారావు, శ్రీనాథు సూర్యకాంతం, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి బొద్దపు భాస్కరరావు, కాళ్ల రాము, నాయకులు శానాపతి గంగాధర్, కరణం రాము, శ్రీనాథు జగ్గారావు, గొకేడ అప్పలనాయుడు, బొర అప్పల నాయుడు, (చిన్న), ఎపడాల అప్పలనాయుడు, కోట్ని శ్రీరాం మూర్తి, కరణం త్రినాథరావు, కాత రమణ, అల్లురమణ, యన్నంశెట్టి వెంకటరమణ, పాము వెంకటరావు, కోరుకొండ చెల్లంనాయుడు, ఎదాడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

34 మందికి హోం ఓటింగ్

మాడుగుల: పోలింగ్ కేంద్రానికి వెళ్లలేని 85 ఏళ్లు దాటిన వృద్ధులు, 40 శాతం అంగవైకల్యం వారికి హోం ఓటింగ్ విధానం అమలులోకి వచ్చిందని తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. మాడుగుల నియోజకవర్గంలో ఇలాంటి వారిని 98 మందిని గుర్తించగా, తొలిరోజు శుక్రవారం 34 మందికి వారి అభిమతం మేరకు హోం ఓటింగ్ వేసే అవకాశం కల్పించారు. తహసీల్దార్ జె. ఈశ్వరమ్మ, ఐదుగురు సెక్టారు అధికారులు బీఎల్వోలు, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో మోస్తరు వర్షం

రోలుగుంట: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. వారం రోజులుగా ఉష్ణోగ్రత తీవ్రత అధికమై వడగాడ్పులు తోడవడంతో ఇళ్లలో నుంచి ప్రజలు బయటకు రాలేకపోతున్నారు. వృద్ధులు, చిన్నారులు, ఆరోగ్య కేంద్రాల్లో రోగులు అనేక ఇక్కట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి రెండున్నర గంటల పాటు భానుడు ఉగ్రరూపం చూపించాడు. ఆ తర్వాత ఒక్కసారిగా వాతావరణం చల్లబడి మోస్తరు వర్షం పడింది. కొండపాలెం, వెలంకాయలపాలె, భోగాపురం తదితర గ్రామాల్లో కురిసింది.